క్లుప్తంగా

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకంలో పాల్గొన్న నాగం వర్షిత్‌రెడ్డి

కనగల్ : దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ బీజేపీ మండల అధ్యక్షుడు పర్సనబోయిన భిక్షం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి పాల్గొని పాలాభిషేకం చేశాడు. కార్యక్రమంలో నాయకులు పిండి పాపిరెడ్డి, పులకరం భిక్షం, తిరందాసు కనకయ్య, కాలం విజేయందర్‌రెడ్డి, నకిరేకంటి శంకర్, పోలోజు భిక్షమాచారి,నరసింహ, యాదగిరి, సైదులు ఉన్నారు.

ఆర్ క్రిష్ణయ్య ఫ్లెక్సీకి పాలాభిషేకం

నల్లగొండ టౌన్ : కేంద్ర ప్రభుత్వం జనగణనలోనే కులగణన చేస్తామని క్యాబినేట్‌లో నిర్ణయించడం హర్షం వ్యక్తం చేస్తూ గురువారం పట్టణంలోని బీపీ మండల్ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.క్రిష్ణయ్య ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, పిల్లి రామరాజు, నారాయణయాదవ్, మునాస ప్రసన్నకుమార్, సతీష్‌యాదవ్, పుట్ట వెంకన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడికి ఆర్థిక చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

చిట్యాల : మండలంలోని బోయగుబ్బ గ్రామానికి చెందిన చీకూరి అనిల్‌కుమార్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతడి వైద్య ఖర్చులకుగాను 2002–03లో పదోతరగతి కలిసి చదువుకున్న స్నేహితులు రూ.85,500 సేకరించి గురువారం అతడికి అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే నూతన కార్యవర్గం ఎన్నిక

నల్లగొండ టౌన్ : పట్టణంలోని టీఎన్‌జీవోస్ భవన్‌లో గురువారం టీయూడబ్ల్యూజే సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఫహిమొద్దిన్, అధ్యక్షుడిగా గుండగోని జయశంకర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్, ఎం.వెంకట్‌రెడ్డి, బి.శ్రీనివాస్, ఎ.శ్రీనివాస్, గాలయ్య, లక్ష్మీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వీరస్వామి, ఉప ప్రధాన కార్యదర్శిగా శివప్రసాద్, కార్యదర్శులుగా విజయ్, రాము, రామసాయిలు, డి.భాస్కర్, వేణు, గురుపాదం, మల్లేష్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా అంజయ్య, ఎం.నాగిరెడ్డి, కల్చరల్ కార్యదర్శిగా నర్సింహారావుతో పాటు పలువురు ఎన్నికయ్యారు.

గంజాయి నిర్మూలనపై అవగాహన

నల్లగొండ : పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి అలవాటు ఉన్న వారి తల్లిదండ్రులకు నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి పర్యవేక్షణలో టూటౌన్ సీఐ రాఘవులు, ఎస్‌ఐ సైదులు ఆధ్వర్యంలో ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పిల్లలు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలంటే తల్లిదండ్రుల పర్యవేక్షణ కీలకమని, గంజాయి వంటి మత్తు పదార్థాలతో వారి ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందన్నారు. అదేవిధంగా ఆపరేషన్ పరివర్తన్‌లో భాగంగా గంజాయి నిర్మూలన కోసం నల్లగొండ టూ టౌన్ పరిధిలో పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఉందన్నారు. కార్యక్రమంలో టూటౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, పలువురు తల్లిదండ్రులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

గ్రామ పోలీస్ అధికారులు కీలకం



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ సాయిప్రశాంత్

తిప్పర్తి : గ్రామాలలో గ్రామ భద్రత అధికారుల పాత్ర కీలకమని, ఎదైనా సమస్య ఉంటే గ్రామ పోలీస్ అధికారులను సంప్రదించాలని ఎస్‌ఐ సాయిప్రశాంత్ అన్నారు. గురువారం మండలంలోని ఇండ్లూర్ గ్రామంలో ప్రజలకు దొంగతనాలు, సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి న్యాయం పొందాలన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పోలీస్ అధికారిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవిలో ప్రజలు ఆరుబయట నిద్రిస్తున్న సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. దొంగతనాలు జరగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మీలింగారావు, ఏఎస్‌ఐ లింగయ్య, గ్రామపోలీస్ అధికారి సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకలను కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పార్టీల, సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా జెండాలను ఎగురవేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు చేపట్టారు.

– సాక్షి నెట్‌వర్క్



నకిరేకల్ : జెండావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం, చైర్‌పర్సన్ రజిత



నల్లగొండ : హమాలీ వర్కర్ల జెండా ఆవిష్కరణలో పాల్గొన్న భూపాల్‌రెడ్డి



నల్లగొండ : ఐఎన్‌టీయూసీ జెండావిష్కరిస్తున్న గుమ్మల మోహన్‌రెడ్డి



నల్లగొండ టౌన్ : సీపీఎం జెండా ఎగురవేస్తున్న తుమ్మల వీరారెడ్డి



నల్లగొండ టౌన్ : ఏఐటీయూసీ జెండావిష్కరణ చేస్తున్న దేవేందర్‌రెడ్డి



చిట్యాల : మే డే వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ సీతారాములు



మునుగోడు : ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు



నల్లగొండ టౌన్ : ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు



మర్రిగూడ : జెండా ఎగురవేస్తున్న సీపీఐ నాయకులు



కనగల్ : సీపీఎం జెండావిష్కరిస్తున్న ప్రభావతి



రామగిరి(నల్లగొండ) : అప్పాజిపేటలో జెండా ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు



తిప్పర్తి : జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సుధాకర్‌రెడ్డి



చండూరు : జెండావిష్కరిస్తున్న రామలింగం



కేతేపల్లి : వేడుకల్లో పాల్గొన్న సీపీఎం నాయకులు



కట్టంగూర్ : సీఐటీయూ జెండా ఎగురవేస్తున్న పెంజర్ల సైదులు



శాలిగౌరారం : సీపీఎం ఆధ్వర్యంలో..

బొజ్జ అనిల్‌కుమార్‌కు డాక్టరేట్



రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ బొజ్జ అనిల్‌కుమార్ కెమిస్ట్రీలో పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. నల్లగొండ పట్టణం మర్రిగూడకు చెందిన అనిల్‌కుమార్ యూజీసీ నెట్ అర్హత సాధించి జేఆర్‌ఎఫ్ సాధించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2011లో జరిగిన ఏపీ పీఎస్సీ పరీక్షల్లో డిగ్రీ లెక్చరర్‌గా ఎంపికయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ వై.హేమశ్రీ పర్యవేక్షణలో సింథసిస్ అండ్ బయోలాజికల్ స్టడీ ఆఫ్ నావెల్ హెటిరోసైక్లిక్ రింగ్ పెండెంట్ 1,2,3 ట్రయజోల్ డెరివేటివ్స్ అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించి డాక్టరేట్ అందుకున్నారు.

నాగరాజుకు మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి



నల్లగొండ టూటౌన్ : నీలగిరి మున్సిపల్ కార్యాలయంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న నాగరాజుకు మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి కల్పిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన మరో మూడు నాలుగు రోజుల్లో ఏదో ఒక మున్సిపాలిటీకి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. అదే విధంగా దేవరకొండ మున్సిపాలిటీలో ఆర్‌ఓగా పనిచేస్తున్న ఆరీపోద్దీన్‌కు మేనేజర్‌గా పదోన్నతి కల్పించారు.

నూతన కమిటీ ఎన్నిక



కంది యాదగిరి (అధ్యక్షుడు)



చింత రామస్వామి (కార్యదర్శి)

శాలిగౌరారం : మండల కేంద్రంలో శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ హమాలీ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా కంది యాదగిరి, కార్యదర్శిగా చింత రామస్వామి, ఉపాధ్యక్షుడిగా బండారు శేఖర్ ఎన్నికయ్యారు. మండలంలోని శాలిగౌరారం, శాలిలింగోటం, తిరుమల రాయునిగూడెం, జాలోనిగూడెం గ్రామపంచాయతీలకు చెందిన సుమారు 300మందికి పైగా వ్యవసాయ మార్కెట్‌యార్డులో హమాలీలుగా పనిచేస్తున్నారు.

క్షయ రహిత సమాజానికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు : క్షయ రహిత సమాజానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో క్షయవ్యాధి గ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రతలు, చికిత్సపై ముద్రించిన కరపత్రాలను ఆయన తన క్యాంపు కార్యాలయంలో విడుదల చేసి మాట్లాడారు. క్షయవ్యాధి సోకిన వ్యక్తులు నిర్లక్ష్యం చేస్తే వ్యాధి అధికమవడంతో పాటు ఇతరులకు సోకే ప్రమాదం ఉంటుందన్నారు. కావున ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండి దానిని పూర్తిగా నిర్మూలించేందుకు పాటుపడాలని



కరపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి నర్మద, వైద్యసిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



ఎర్రజెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

నల్లగొండ టౌన్ : చికాగో అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఎమ్మెల్సీ, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. గురువారం మే డే సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. కార్మికులు ఐక్యంగా తమ హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పల్లా దేవేందర్‌రెడ్డి, లొడంగి శ్రవన్‌కుమార్, మల్లెపల్లి ఆదిరెడ్డి, పబ్బు వీరస్వామి, బొల్గూరి నర్సింహ, గాదెపాక రమేష్, కెఎస్‌రెడ్డి, లెనిన్, ముత్యాలు, నేతి యాదగిరి, మదార్, యూసూఫ్, వెంకన్న, సుజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరోజే రూ.1.10 కోట్లు

నీలగిరిలో రికార్డు స్థాయిలో ఆస్తిపన్ను వసూలు

- ఏడాది డిమాండ్ రూ.17.75 కోట్లు
- ఏప్రిల్ నెల వసూలు రూ.7.10 కోట్లు
- 7 వరకు ఐదు శాతం రాయితీ గడువు పెంచిన ప్రభుత్వం

నల్లగొండ టూటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఎర్లీబర్డ్ స్కీం కింద ముందస్తు ఆస్తిపన్ను చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ కల్పించిన విషయం తెలిసిందే. ఈ రాయితీ అవకాశాన్ని నీలగిరి మున్సిపల్ ప్రజలు భాగా వినియోగించుకున్నారు. ఐదు శాతం రాయితీకి ప్రభుత్వం ఏప్రిల్ 30 గడువు పెట్టింది. ఈ క్రమంలో ఏప్రిల్ 30వ తేదీ ఒక్క రోజే రూ.1.10 కోట్లు వసూలు చేసి నీలగిరి మున్సిపాలిటీ రికార్డ్ సృష్టించింది. అదేవిధంగా నీలగిరి మున్సిపాలిటీ ఆస్తిపన్ను ఏడాది డిమాండ్ రూ.17.75 కోట్లు కాగా ఒక్క ఏప్రిల్ నెలలోనే రూ.7.10 కోట్లు వసూలు చేసి చరిత్ర సృష్టించింది. నీలగిరి మున్సిపాలిటీ చరిత్రలో ఎప్పుడు కూడా ఒక్క రోజే ఐదు శాతం రాయితీ కింద రూ.1.10 కోట్లు వసూలు చేసిన దాఖలు లేవు. ఏడాదిలో కూడా వసూలు చేయలేని ఆస్తి పన్నును ఒక్క నెలలోనే రూ.7.10 కోట్లు చేసి



రెవెన్యూ విభాగం ఉద్యోగులు కొత్త రికార్డ్ సొంతం చేసుకున్నారు. కాగా గతేడాది ఇదే ఐదు శాతం రాయితీ కింద ఏప్రిల్ నెలలో రూ.5.40 కోట్లు మాత్రమే వసూలు చేయగలిగారు.

ఐదు శాతం రాయితీ గడువు పెంపు..

2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను ఒకేసారి ముందస్తుగా చెల్లించే వారికి ఐదు శాతం రాయితీ గడువును ప్రభుత్వం ఈనెల 7వ తేదీ వరకు పొడిగించింది. ప్రతి ఏప్రిల్ నెలలో మాత్రమే ఈ రాయితీ ఉండగా ఈ సారి మరో వారం రోజులు గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి అధికార ఉత్తర్వులు నేడు వచ్చే అవకాశం ఉంది. దాంతో ఆస్తిపన్ను సర్వర్ ఐదు శాతం రాయితీతో యథావిధిగా గురువారం కొనసాగింది. గడువు పెంచినందున పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ కోరారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం పట్టణంలోని బోయవాడ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం శిక్షణ శిబిరానికి వచ్చిన పిల్లలతో ముచ్చటించారు. ఏ సబ్జెక్టు అంటే ఇష్టమని? ఎలాంటి ఆటలు ఇష్టమని అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో చెస్ ఆడి ఎలా గెలవాలో మెళకువలు తెలియజేశారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే చదువుతో పాటు అన్ని విషయాల్లో ముందు ఉండాలన్నారు. ఈ శిక్షణ శిబిరాన్ని నల్లగొండ పట్టణ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు 15రోజుల పాటు నిర్వహించే ఈ వేసవి శిక్షణ శిబిరంలో ఇండోర్ గేమ్స్, డ్యాన్స్, హస్తకళలు, డ్రాయింగ్, పెయింటింగ్, కెరీర్ గైడెన్స్, నైతిక విలువలు, స్టోరీ టెల్లింగ్ తదితర అంశాల్లో నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.



నల్లగొండ : విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరైజర్లు, స్కెచ్ పెన్నులు, వాటర్ కలర్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.భిక్షపతి, నాగార్జునసాగర్ బాలకేంద్రం పర్యవేక్షకులు, నల్లగొండ బాలకేంద్రం ఇన్‌చార్జ్ బాలు, తదితరులు పాల్గొన్నారు.

లారీల కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

నార్కట్‌పల్లి: ధాన్యం ఎగుమతికి ఎక్కువ లారీలను అందుబాటులో ఉంచాలని ఆదేశించినా స్పందించని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. లారీలు సకాలంలో పంపకుంటే కాంట్రాక్టర్‌కు చెల్లింపులు ఆపాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, డీటీ రామకృష్ణ, ఆర్ఐ తరుణ్, పీఏసీఎస్ చైర్మన్ నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

రైస్‌మిల్లును తనిఖీ చేసిన కలెక్టర్

చిట్యాల : మండలంలోని వట్టిమర్తి గ్రామశివారులో గల ఉదయ్ రైస్ మిల్‌ను గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠి తనిఖీ చేశారు. మండలంలోని కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం ఎగుమతులు జరగడం లేదని పలువురు రైతులు ఇటీవల అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆమె రైస్ మిల్లును తనిఖీ చేశారు. ధాన్యం దిగుమతులలో ఎదురవుతున్న ఇబ్బందులను ఆమె రైస్‌మిల్లర్ వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట తహసీల్దార్ క్రిష్ణనాయక్ తదితరులున్నారు.

వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభం



కేతేపల్లి : కొప్పోలులో వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న బోళ్ల వెంకట్‌రెడ్డి



కట్టంగూర్ : చెర్వుఅన్నారంలో హ్యాండ్‌బాల్ శిక్షణను ప్రారంభిస్తున్న హెచ్‌ఎం రమ

కేతేపల్లి : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని ఎన్‌డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొప్పోలు గ్రామంలో జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కేతేపల్లి ఎస్‌ఐ శివతేజ, పాఠశాల హెచ్‌ఎం పి.రమేష్, మాజీ ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, పంచాయతీ కార్యదర్శి సయ్యద్‌బాబా, ఉపాధ్యాయులు కుశలదరెడ్డి, వీరభద్రయ్య, నాగయ్య, సీఆర్‌పీ కె.మహేందర్, పీటీటీలు పాల్గొన్నారు.

నెమ్మానిలో ఖోఖో శిక్షణ..

నార్కట్‌పల్లి : మండలంలోని నెమ్మాని గ్రామంలో ఖో ఖో క్రీడ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సీనియర్ ఖోఖో క్రీడాకారుడు ఉయ్యాల శ్రవణ్ తెలిపారు. ఈ శిక్షణను గ్రామానికి చెందిన రిటైర్డ్ వీఆర్‌ఓ అలుగుబెల్లి మధుసూదన్‌రెడ్డి వీణ గురువారం ప్రారంభించి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఆసక్తి గలవారు 99490 34511ను సంప్రదించాలని కోరారు.

చెర్వుఅన్నారంలో హ్యాండ్‌బాల్ శిక్షణ..

కట్టంగూర్ : మండలంలోని చెర్వుఅన్నారం ఉన్నత పాఠశాలలో ఈ నెల 1నుంచి 30వతేదీ వరకు నల్లగొండ జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి ఉచిత హ్యాండ్‌బాల్ శిక్షణను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ పాఠశాల హెచ్‌ఎం కందాల రమ కోరారు. గురువారం ఆ పాఠశాలలో హ్యాండ్‌బాల్ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాలయ పుల్లయ్య, ఉపాధ్యాయులు రాంమోహన్‌రెడ్డి, నగేశం, గ్రామస్తులు సుధాకర్, వెంకన్న, సాయి, శివ ఉన్నారు.

ఉరుమడ్లలో హాకీ శిక్షణ శిబిరం

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో జిల్లా క్రీడా, యువజన శాఖ ఆధ్వర్యంలో వేసవి హాకీ ఉచిత శిక్షణ శిబిరాన్ని గురువారం ప్రారంభించినట్లు కోచ్ గంగాపురం రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉచిత శిక్షణ శిబిరాన్ని మే 1నుంచి జూన్ 06 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్, నాయకులు పట్ల జనార్దన్, పాగర్ల వెంకన్న, అజీముద్దీన్, ఎలుగు చంద్రశేఖర్, సుంకరి ఝాన్సీ, సాగర్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

వెల్మకన్నెలో వాలీబాల్..

గట్టుప్పల్ : మండలంలోని వెల్మకన్నె గ్రామంలో జిల్లా యువజన క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 01 నుంచి 6వతేదీ వరకు నిర్వహించే వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని మాజీ ఎంపీటీసీ చాపల మారయ్య, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రావుల రమేష్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎల్లప్ప, క్రీడాకారులు భీమరపల్లి పవన్, శివమణి, నవీన్, మనోజ్, సాయి, రామక్రిష్ణ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రెండు గేదెలు, ఎద్దు మృతి

శాలిగౌరారం : విద్యుదాఘాతానికి గురై రెండు పాడి గేదెలు, ఓ ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని ఊట్కూరు, చిత్తలూరు గ్రామాల్లో గురువారం చోటు చేసుకుంది. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలో బుధవారం సాయంత్రం బలమైన ఈదురుగాలులకు ఊట్కూరు, చిత్తలూరు, వల్లాల గ్రామాలలో విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. గురువారం ఉదయం ఊట్కూరు గ్రామంలో మేతకు వెళ్లిన కొనపాకల యాదయ్యకు చెందిన రెండు పాడి గేదెలు గ్రామ సమీపంలోని పంటపొలాలలో తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి మృతిచెందాయి. మృతి చెందిన పాడిగేదెల విలువ సుమారు రూ.2లక్షలు ఉంటుందని బాధిత రైతు వాపోయాడు. అదే విధంగా మండలంలోని చిత్తలూరు గ్రామంలో గనగాని అశోక్‌కు చెందిన అరక ఎద్దు గ్రామసమీపంలోని పంటపొలాల్లోకి మేతకోసం వెళ్లి తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి మృతిచెందింది. ఎద్దు విలువ సుమారు రూ.80వేలకు పైగా ఉంటుందని రైతు తెలిపాడు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

రామగిరి(నల్లగొండ) : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని షీ టీమ్ ఏఎస్‌ఐ ఆర్.ఉపేందర్‌స్వామి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐలో షీ టీమ్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. విలువైన సమయాన్ని వృథా చేయకుండా జీవిత లక్ష్యంపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సింహాచారి, ఉమెన్ ఏఎస్‌ఐ విజయలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ నరిసింహ, కృష్ణారెడ్డి, కానిస్టేబుల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.